## 'ఎండిన పంటలకు పరిహారం అందించాలి'



చౌటుప్పల్ రూరల్ : పంతంగి గ్రామంలో ఎండిన పొలాన్ని పరిశీలిస్తున్న కిసాన్ మోర్చా నాయకులు

రామన్నపేట/ చౌటుప్పల్, మార్చి 24 : నీళ్లు లేక ఎండిపోయిన వరి పొలాలకు ఎకరానికి 30వేల రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రామన్నపేట మండలం బోగారం, చౌటుప్పల్ మండలంలోని పంతంగి, అంకిరెడ్డి గూడెం గ్రామాల్లో ఆదివారం ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమాల్లో కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు గుండాల అంజయ్య, దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, నాయకులు శివకృష్ణ, చంద్రశేఖర్, రాములు, జంగయ్య, అమరేం దరెడ్డి, భిక్షం పాల్గొన్నారు.

## స్వీపర్ కుటుంబానికి ఆర్థిక సాయం



ఆత్మకూరు (ఎం) : యాదయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపీపీ మంగమ్మ

ఆత్మకూరు(ఎం), మార్చి 24 : మండల పరిషత్ కార్యాలయంలో స్వీపర్‌గా పనిచేస్తున్న మండల కేంద్రానికి చెందిన ఎలిమినేటి యాదయ్య (70) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు ఆదివారం పరామర్శించారు. మండల పరిషత్ కార్యాలయం తరపున ఎంపీపీ తండా మంగమ్మ రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. బీర్ల ఫౌండేషన్ తరపున మాజీ సర్పంచులు జెన్నాయికోడె నగేశ్, యాస లక్ష్మారెడ్డి రూ.5వేలు, ఆరె వెంకటేశ్, శ్రీకాంత్ మరో రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుండెగాని ఐలయ్యగౌడ్, రజక సంఘం అధ్యక్షుడు ఎలిమినేటి మురళీకృష్ణ, సత్యనారాయణ, ఏలెందర్ పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం

రాజాపేట : మండలంలోని జాల గ్రామంలో కేశపురం లత ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. నిరుపేద అయిన ఆ కుటుంబాన్ని జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, గంధమల్ల నర్సింహులు, ఠాకూర్ భీకంసింగ్, బాలనర్సయ్య, గణేశ్, పాండరి, బాలాచారి, మహేందర్, కిష్టయ్య, ఉమేశ్‌చారి, వెంకటయ్య పాల్గొన్నారు.



రాజాపేట : జాలలో ఆర్థిక సాయం అందజేస్తున్న మైసమ్మతల్లి ఫౌండేషన్ సభ్యులు

## బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మణికంఠగౌడ్




మణికంఠగౌడ్‌కు నియామక పత్రం అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు భాస్కర్

భువనగిరి కలెక్టరేట్, మార్చి 24 : భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని హన్మాపురం గ్రామానికి చెందిన బూర్గు మణికంఠగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఊట్కూరి అశోక్, ఎన్నం శివ, బీజేపీ మండలాధ్యక్షుడు సురేశ్ రెడ్డికి మణికంఠగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

### కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా చొక్కారెడ్డి

భూదాన్ పోచంపల్లి, మార్చి 24 : బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా భూదాన్ పోచంపల్లి మండలానికి చెందిన మేకల చొక్కారెడ్డిని నియమించారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్‌రెడ్డి ఆదివారం నియామక పత్రం అందజేశారు. పార్టీ బలోపేతానికి, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా చొక్కారెడ్డి అన్నారు.

## కొలనుపాక గౌడ ఐక్య సాధన సమితి కమిటీ



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

ఆలేరు రూరల్, మార్చి 24 : మండలంలోని కొలనుపాక గౌడ ఐక్య సాధన సమితి కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భీమగోని సంతోష్, గౌరవాధ్యక్షుడిగా కోటగిరి సత్యం, ఉపాధ్యక్షులుగా భీమగోని చేతన్, మడిపల్లి నర్సింహులు, బండపల్లి మహేశ్, ప్రధాన కార్యదర్శిగా ఆరె పాండు, కోశాధికారిగా దూడల సాగర్, సహాయ కార్యదర్శులుగా మిట్టపల్లి భాస్కర్, మాసాపేట రాజు, ముఖ్య సలహాదారులుగా బైరి రమేశ్, దూడల భాగయ్య, బైరి కాళేందర్, కార్యవర్గ సభ్యులుగా మిట్టపల్లి వీరస్వామి, ఆరె బాలరాజు, అబ్బగోని సుధాకర్, మాసాపేట సుభాశ్ ఎన్నికయ్యారు.

# వైభవంగా ధ్వజారోహణం

భూదాన్ పోచంపల్లి, మార్చి 24 : పట్టణ కేంద్రంలోని లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం దేవాలయంలో ధ్వజారోహణం, గరుడ ముద్ద కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అగ్ని ప్రతిష్ఠ హోమం, బలిహరణం, గరుడ ముద్ద నివేదన, హారతి, తీర్థ ప్రసాద గోష్టి, దేవతా హ్వానం, బేరీ పూజ, నివేదన హారతి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అంకం వినోద్, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్నాటి బాలసుబ్రమణ్యం, నాయకులు, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



ధ్వజారోహణలో పాల్గొన్న భక్తులు

## యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం



యోగా శిక్షణలో పాల్గొన్న చిన్నారులు

వలిగొండ, మార్చి 24 : పరిపూర్ణ ఆరోగ్యం కోసం యోగా సాధన చేయాలని యోగా మాస్టర్ పాలకూర్ల పాండు అన్నారు. మండలంలోని గోకారం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన యోగా శిక్షణ తరగతులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మనిషి నిత్య జీవితంలో యోగా, వ్యాయామం చేయాలన్నారు. యోగాతో బీపీ, షుగర్, సంక్రమిత వ్యాధులు దరిచేరవని, సంపూర్ణ యోగాతో పరిపూర్ణ జీవితం సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో తుర్కపల్లి సురేందర్, చెన్నగోని అంజయ్య, పాపయ్య, గురుస్వామి, మల్లేశం, తిరుపతమ్మ, వసంత, భాషయ్య పాల్గొన్నారు.

### పద్మానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ



గణేశ్, అధ్యక్షుడు

భూదాన్ పోచంపల్లి, మార్చి 24 : పట్టణంలో పద్మానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంజి గణేశ్, ఉపాధ్యక్షులుగా పొట్టబత్తిని కృష్ణ, డబ్బికార్ నాగేశ్, ప్రధాన కార్యదర్శిగా వేశాల వేణు, కోశాధికారిగా చెడుదుపు నాగేశ్, సహాయ కార్యదర్శిగా వల్లందాస్ ప్రవీణ్, మరో 17 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

### టెట్ ఫీజు తగ్గించాలి

రామన్నపేట, మార్చి 24 : ప్రభుత్వం పెంచిన టెట్ ఫీజును తగ్గించాలని బీఆర్‌ఎస్‌వీ నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు జెట్టి శివప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఒక పేపర్‌కు రూ.200, రెండో పేపర్‌కు 300 రూపాయలు వసూలు చేసిందని తెలిపారు. తాజాగా ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెంచిన ఫీజును తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు.

### పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి

భువనగిరి కలెక్టరేట్, మార్చి 24 : పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్కా కృష్ణ అన్నారు. మండలంలోని హన్మాపురం, అనంతారం, బీఎన్ తిమ్మాపురం, ముత్తిరెడ్డిగూడెం, తుక్కాపురం గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన పార్టీ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. సమావేశాల్లో పార్టీ మండలాధ్యక్షుడు చీర్క సురేశ్‌రెడ్డి, నాయకులు వినోద్‌కుమార్, మణికంఠగౌడ్, కిశోర్, బాలనరసింహ, వెంకటేశ్‌యాదవ్, మాణిక్యంరెడ్డి పాల్గొన్నారు.

## 'కుమ్మరులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న శాలివాహన సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు

తుర్కపల్లి, మార్చి 24 : కుమ్మరులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని శాలివాహన సంఘం మండలాధ్యక్షుడు జివిలికపల్లి ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు.

మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుమ్మరులకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించడంతోపాటు ఎస్సీ, ఎస్టీ జాబితాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో సంఘం నాయకులు శ్రీశైలం, శ్రీనివాస్, భాస్కర్ పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా శ్రీనివాస్‌గుప్తా



శ్రీనివాస్ గుప్తా

వలిగొండ, మార్చి 24 : బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మండల కేంద్రానికి చెందిన బచ్చు శ్రీనివాస్ గుప్తా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఆదివారం భువనగిరిలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బందారపు లింగస్వామి, చంద్రశేఖర్, యాదిరెడ్డి, కృష్ణ, సత్తయ్య పాల్గొన్నారు.

### బూత్ కమిటీలను బలోపేతం చేయాలి

మునుగోడు, మార్చి 24 : రానున్న లోకసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు పెంబళ్ల జానయ్య కోరారు. ఆదివారం మండలంలోని కల్వలపల్లి, పులిపలుపుల, జమస్తాన్‌పల్లిలో నిర్వహించిన బూత్ కమిటీ సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశాల్లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణుకుమార్, నాయకులు అశోక్‌గౌడ్, చంద్రకళ, నరేందర్‌గౌడ్, ధనుంజయ్, యాదయ్య, అంతిరెడ్డి, నర్సింహ, రమేశ్, లింగస్వామి, శంకర్, భూపాల్, నర్సింహ, శ్రీనివాస్, మారయ్య, కృష్ణ, శేఖర్ పాల్గొన్నారు.

## గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సైదులు గౌడ్



నియామక పత్రాన్ని అందుకుంటున్న సైదులు గౌడ్

చౌటుప్పల్, మార్చి 24 : తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చౌటుప్పల్ పట్టణానికి చెందిన ముప్పిడి సైదులుగౌడ్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌దాసు నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా సైదులుగౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు.

### ఎస్సీ మోర్చా నియోజకవర్గ ఇన్‌చార్జిగా శ్రీనివాస్

చిట్యాల, మార్చి 24 : ఎస్సీ మోర్చా భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జిగా చిట్యాలకు చెందిన మాస శ్రీనివాస్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం స్థానికంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మోర్చా బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి గంగిడి మనోహర్‌రెడ్డికి, బూర నర్సయ్యగౌడ్, నాగం వర్షిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



అప్పటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

చౌటుప్పల్ రూరల్, మార్చి 24 : మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలో దీప్తి హైస్కూల్‌లో 1998-99 సంవత్సరం బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు బత్తుల దశరథ, అంబటి విజయ్‌కుమార్, చిట్టిప్రోలు వెంకటేశం, వల్లందాసు వెంకటేశం, బాతరాజు సత్యం, గుత్తా బలిచక్రారెడ్డి, వెంకటనారాయణ, ఎండీ యూసుఫొద్దీన్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకన్నను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

## పోలీసుల వేధింపులు తట్టుకోలేక రైతు ఆత్మహత్యాయత్నం

**వారం రోజులుగా ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైనం**

**బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

నీలగిరి, మార్చి 24 : పోలీసుల వేధింపులు తాళలేక ఓ రైతు ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వారం రోజులుగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చావుబతుకుల నడుమ కొట్టుమిట్టాడుతున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. కట్టంగూర్ మండలం ఈదులూరు గ్రామానికి చెందిన బెల్లి వెంకన్న, లింగయ్య ఇద్దరు అన్నదమ్ముళ్లు. కాలం కలిసి రాకపోవడంతో వెంకన్న బతుకుదెరువు కోసం బొంబాయి పోయాడు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలతో వెంకన్న బొంబాయి నుంచి స్వగ్రామానికి వచ్చి వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మార్చి 18న వెంకన్న, లింగయ్య పశువుల కొట్టం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు పశువుల గడ్డిని తగులబెట్టారు. దాంతో లింగయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంకన్నపై అనుమానంతో కట్టంగూర్ ఎస్‌ఐ అతన్ని పిలిచి విపరీతంగా కొట్టి అదేరోజు సాయంత్రం విడుదల చేశారు. ఇంటికి వెళ్లిన వెంకన్న జరిగిన విషయాన్ని తన భార్యకు చెప్పడంతో సంబంధం లేని విషయంలో కేసు పెట్టి కొట్టడంతో ఆవేశంలో ఆక్రోశాన్ని వెళ్లగక్కింది. దాన్ని రికార్డు చేసిన లింగయ్య పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దాంతో మరుసటి రోజు వెంకన్నను స్టేషన్‌కు రమ్మని ఎస్‌ఐ చెప్పడంతో ముందురోజు జరిగిన సంఘటనను గుర్తు చేసుకుని చేసేది లేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు నల్లగొండలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

### ఎస్‌ఐని సస్పెండ్ చేయాలి : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

కారణాలు లేకుండా స్టేషన్‌కు పిలిచి విపరీతంగా కొట్టిన కట్టంగూర్ ఎస్‌ఐని సస్పెండ్ చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకన్నను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకన్న దుస్థితికి కారణమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, ఆస్పత్రి ఖర్చులు ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్

## భువనగిరి ఎంపీ టికెట్ బీసీకి ఇవ్వడం హర్షణీయం

ఆత్మకూరు(ఎం), మార్చి 24 : భువనగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా బీసీ అయిన క్యామ మల్లేశ్‌ను ప్రకటించడం హర్షణీయమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భువనగిరి ఎంపీగా క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి పార్టీ అధినేత కేసీఆర్‌కు బహుమతిగా ఇస్తామన్నారు. మల్లేశ్ గెలుపు కోసం అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేసి బీసీల సత్తా చాటాలని కోరారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు బాసబోయిన ఉప్పలయ్య, నాయకులు ఇంద్రారెడ్డి, భిక్షపతి, వెంకటేశ్‌గౌడ్, దశరథగౌడ్, సత్తయ్యగౌడ్, నాగరాజు, వెంకట్‌రెడ్డి, మల్లికార్జున్, సత్తయ్య, విశాల్, సతీశ్ పాల్గొన్నారు.

## ఘనంగా మట్టల పండుగ



ఖర్జూర మట్టలను అలంకరణ చేసుకొని ఊరేగింపు చేస్తున్న క్రైస్తవులు

మోత్కూరు, మార్చి 24 : పట్టణంలోని కార్మెల్ బాప్టిస్ట్ చర్చిలో క్రైస్తవులు ఆదివారం మట్టల పండుగను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వీధుల్లో క్రైస్తవులు ఖర్జూర మట్టలను పూలతో అలంకరణ చేసుకొని ఊరిగేంపు నిర్వహించారు. క్రైస్తవ పాటలు ఆలపిస్తూ ప్రార్థనలు చేశారు. పాస్టర్ బాకి పరంజ్యోతి మాట్లాడుతూ ఏసుక్రీస్తు మనుషులందరి కొరకు సిలువ మీద ప్రాణాలు పెట్టి తిరిగి లేవడానికి కంటే ముందు జయ ఉత్సాహంతో ఊరేగింపుగా యోరుషలేనకు వెళ్లెను అన్నారు. దానిని జ్ఞాపకం చేసుకుంటూ జరుపుకొనే ఉత్సవాన్ని మట్టల పండుగ అంటారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు బాకి సుశీల, పేతురు, పూలమ్మ, నర్సింహ, వనజ, కిష్టయ్య, దీనమ్మ, ముత్తయ్య, కృపమ్మ, యాదగిరి, రేణుక, సామేలు, చిన్న రవి, రాములు, కృష్ణ, సంపూర్ణ, లలిత పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై దాడులు

- ముగ్గురిపై కేసు
- 131 లీటర్ల మద్యం సీజ్

భువనగిరి కలెక్టరేట్, మార్చి 24 : అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై భువనగిరి రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి ముగ్గురిపై కేసులు నమోదు చేశారు. 131లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రూరల్ ఎస్‌ఐ వి.సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వడాయిగూడెం, అనంతారం, బీఎన్ తిమ్మాపురం గ్రామాల్లో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో రూరల్ పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. వారి వద్ద నుంచి 131 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు.

బెల్ట్ షాపుల నిర్వాహకులు శ్యామల పెంటయ్య, హనుమంతు, కత్తుల అరవింద్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

## మద్యం దుకాణంలో చోరీ

- రూ.4లక్షలు అపహరణ




తుర్కపల్లిలో మద్యం దుకాణం వద్ద ఆధారాలను సేకరిస్తున్న క్లూస్ టీమ్

తుర్కపల్లి, మార్చి 24 : మండల కేంద్రంలోని మద్యం దుకాణంలో శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. దుర్గా వైన్స్ నిర్వాహకులు రోజు మాదిరిగా రాత్రి 10గంటల సమయంలో దుకాణం మూసివేశారు. ఆదివారం ఉదయం వచ్చేసరికి షెటర్ పగులగొట్టి ఉంది. వారి సమాచారం మేరకు ఎస్‌ఐ తఖియుద్దీన్ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. క్యూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించారు. షాపులో ఉన్న నాలుగు లక్షల నగదును దుండగులు అపహరించుకుపోయినట్లు నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.